## ట్రైనీ కలెక్టర్‌కు సిఎం చిత్రపటం బహూకరణ


ట్రైనీ కలెక్టర్ మనోజ్‌కుమార్‌కు సిఎం చిత్ర పటాన్ని బహూకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఝరాసంగం, జనవరి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాలను మంగళవారం ట్రైనీ కలెక్టర్ మనోజ్‌కుమార్ పరిశీలించారు. ఆయా కార్యాలయాల్లోని రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్‌కు యూత్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నవీన్‌పాటిల్, లక్ష్మారెడ్డి, మజర్ ఆహ్మాద్, అన్వర్, అమృత్, సతీష్‌స్వామి, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మెగాస్టార్ చిరంజీవిని కలిసిన రామకృష్ణ

**రామచంద్రాపురం, జనవరి 7, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్‌కు చెంది ప్రముఖ వ్యాపారవేత్త అరవ రామకృష్ణ మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవిని తన ఆప్తులతో కలిసి కలుసుకుని పూల బొకేను అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


మెగాస్టార్ చిరంజీవిని కలిసిన అరవ రామకృష్ణ తదితరులు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 7, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చిన దరఖాస్తులను వ్యక్తిగత విచారణ జరిపి, గ్రామ సభలలో చర్చించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలతో, జిల్లాలో ఎక్కడ కూడా ఇండ్లు ఉన్న లబ్ధిదారులు ఇచ్చారు, లేని వారికి ఇవ్వలేదు, అన్న ఫిర్యాదు రాకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అధికారుల విచారణ అనంతరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇందిర మహిళలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పెండింగ్ ఉన్న వాటిని, గ్రామాల్లో లేనివారిని గ్రామాలకు పిలిపించి వారి వివరాలు సేకరించి సర్వే పూర్తయి ఎలా అధికారులు చూడాలన్నారు. జిల్లాలోని కొల్లూరు, తెల్లాపూర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అంగన్వాడి కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసేలా జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాధికారి, డిడబ్ల్యూవోలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, హౌసింగ్ పీడీ. చలపతి, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కాంట్రాక్టులు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 7 ప్రభాతవార్త:** పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తహసీల్దార్‌లను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ పారదర్శక పాలనపై ధరణి, ల్యాండ్ కేసులు, కోర్టు కేసులు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఫారెస్ట్ భూ సమస్యలు సంబంధిత అంశాలపై తాహశీల్దార్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహశీల్దార్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్‌ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి, ఆ ఫైల్‌లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదే విధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్వో భుజంగరావు, ఆర్డీవోలు రమాదేవి, మహిపాల్‌రెడ్డి, జైచంద్రారెడ్డి, సంబంధిత తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న సిరి బంగారు

**వెల్దుర్తి, జనవరి 7 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని ఎస్‌వీకేఎం స్కూల్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో మాసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దుంపల సిరి బంగారు, గైడ్ టీచర్ ఆంజనేయులు సహకారంతో "స్వయం చాలక నీటి పారుదల రోబో" విధానంతో ఇంటి వద్దనే ఉండి పంటలకు సాగునీరు అందించే నమూనాను ప్రదర్శిస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మపురి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి ఉపాధ్యాయులు రంగారెడ్డి రాష్ట్ర స్థాయిలో మంచి ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయికి ఎన్నిక కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఉమ్మడి జిల్లా ఎస్‌జిఎఫ్ సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

**వెల్దుర్తి, జనవరి 7 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్-14 బాల బాలికల సాఫ్ట్ బాల్ జట్ల ఎంపిక మండల కేంద్రమైన మాసాయిపేటలోని స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించినట్లు మెదక్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి గంగాల రమేష్ తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి 40 మంది బాలురు, 30 మంది బాలికలు హాజరయ్యారని తెలిపారు. ప్రతిభ కనపర్చిన 16 మంది బాలురు, 16 మంది బాలికలను తుది జట్టుకు ఎంపిక చేశామని తెలిపారు. ఈ జట్లు మెదక్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్-14 బాల బాలికల ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఎంపిక కార్యక్రమానికి మాసాయిపేట మండల విద్యాధికారి లీలావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాసాయిపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ధర్మపు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, స్థానిక ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్యాం సుందర్ శర్మ, పద్మ, రాజ్ కుమార్, కోచ్ రేణుక, వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్‌జీఎఫ్ సాఫ్ట్ బాల్ జట్లకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు

# స్త్రీనిధి స్కీంలో అవినీతి జలగలు..!

◆ పర్సంటేజీలు దండుకుంటున్న వైనం ◆ సభ్యులకు తెలియకుండానే రుణాలు ◆ సొంతానికి వాడుకుంటున్నారనే ఫిర్యాదులు..

**టేక్మాల్ జనవరి,7 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం కోట్లాది రూపాయల వ్యయం చేస్తుంది. మహిళలకు ఆర్థిక చేయూతనివ్వడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్త్రీనిధి పథకంలో అవినీతి జలగలు బయలుదేరాయి. స్వయం సహాయక సభ్యులను ప్రోత్సహిస్తూ సంఘాల బలోపేతానికి కృషిచేయాల్సిన సెర్ప్, శ్రీనిధి సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. స్వయం సహాయక సంఘాల్లోని నిరాక్షరాస్యులైన పేద మహిళల అవసరాన్ని ఆసరాగా తీసుకొని అందినకాడికి దండుకుంటున్నారనే ఫిర్యాదులు పెరుగుతున్నాయి. టేక్మాల్ మండలంలో 29 గ్రామ పంచాయతీలున్నాయి. అందులో 653 మహిళ సంఘాలు, 7124 సభ్యులు ఉన్నారు. రుణాలు మంజూరైతే చాలు, గద్దల్లా వాలిపోయి ఒక్కో సభ్యురాలి వద్ద రూ.500 నుంచి రూ. 1000 వరకు వీఓఎలు గుంజుతున్నట్లు తెల్సింది. నెలసరి వాయిదాలు చెల్లించే సందర్భంలోనూ పాసుపుస్తకాల్లో సంతకాలు చేయడానికి సైతం ముక్కు పిండి వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. ఒక్కో సభ్యురాలు నెలసరి పొదుపు కింద రూ.100, ఆరు నెలలు నిండిన ప్రతి గ్రూపు రుణం పొందేందుకు అర్హత సాధిస్తుంది. రుణం పొందిన సభ్యురాళ్ల నెలసరి వాయిదాలను కూడా లీడర్లే వసూలు చేసి తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుంది. టేక్మాల్‌లో ఆరుగురు సీసీలున్నారు. ఇందులో ఒక్కో సీసీకి క్లస్టర్ ఉంటుంది.



టేక్మాల్ శ్రీశక్తి భవనం (ఐకెపి) కార్యాలయం

వారికి 6 గ్రామాలున్నాయి. 32 మంది విఓలున్నారు. ఆరునెలలు గడిచిన గ్రూపులకు సీసీయల్ ద్వారా రుణాలు మంజూరు చేయించే సమయంలో ప్రతి సభ్యురాలి నుంచి రూ.500 నుంచి 1,000 వరకు కమీషన్ పేరిట ఆక్రమంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అలాగే నెలవారీ వసూలు చేసిన వాయిదా సొమ్మును కొంతమంది విఓఎలు బ్యాంకు ఖాతాల్లో జమచేయకుండా తమ సొంతానికి వాడుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లోఉన్న మహిళ సంఘాల డబ్బులను సొంతంగా వాడుకొని గ్రూపు సభ్యులను ఇబ్బంది పెడుతున్న సంఘటనలు చాలానే ఉన్నాయని తెల్సింది.

ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారుల పట్టించుకోకపోవడం శోచనీయం. ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయన్న ఆరోపణలున్నాయి. పాసు పుస్తకాల్లో సంతకాలు చేసేందుకు సైతం రూ.100 చొప్పున గుంజుతున్నారు. ఎందుకివ్వాలని ప్రశ్నిస్తే సభ్యత్వం రద్దు చేస్తామని బెదిరిస్తున్నట్లు తెల్సింది. పై విషయంపై జిల్లా స్థాయి అధికారులు సమాగ్ర విచారణ చేయాలని మహిళ సంఘాలు కొరుతున్నాయి.


మాట్లాడుతున్న వంటేరు

## కెటిఆర్‌పై బనాయించిన కేసులో పసలేదు

### -బిఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 7 (ప్రభాతవార్త):** ఫార్ములా ఈ రేస్ కేసులో కెటిఆర్‌పై అక్రమంగా బనాయించిన ఏసిబి ఈడీ కేసులలో పసలేదని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫార్ములా ఈరేస్‌తో హైదరాబాద్ నగరాన్ని విశ్వవ్యాప్తంగా వినిపించేలా చేసిన కెటిఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం దురదృష్టకరమన్నారు. హైదరాబాద్ ఇమేజ్‌ను డామేజ్ చేసే విధంగా అసమర్థ రేవంత్‌రెడ్డి విధానాలు ఉన్నాయని విమర్శించారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోనో, అక్రమ అరెస్టులతోనో తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్‌రెడ్డి ఆడుతున్న డ్రామా అన్నారు. అక్రమ కేసులతో మానసిక ధైర్యాన్ని దెబ్బతీస్తామని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నాడేమో కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి ఎన్నో అక్రమ అరెస్టులను, కేసులను, బ్లాక్‌మెయిల్ రాజకీయాలను చూశామన్నారు. ఏసిబి విచారణకు కెటిఆర్ న్యాయవాదితో వెళ్లినా పోలీసులు అడ్డుకోవడం రాజ్యాంగాన్ని కాలరాయడమే అన్నారు. పరిపాలన చేతగాక ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా వ్యవహరించడం మంచిదికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, జగదేవ్‌పూర్ పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, దేవి రవీందర్, పాండుగౌడ్, మంగమ్మరాంచంద్రం, అర్జున్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, బెండె మధు, నూనె కుమార్‌యాదవ్, ఖాజా విరాసత్‌అలీ, కౌన్సిలర్లు మర్కంటి వరలక్ష్మి కనకయ్య, బొగ్గుల చందు, మామిడి శ్రీధర్, కిరణ్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు ఉమర్, సీనియర్ నాయకులు నర్సింగరావు, ఆకుల దేవేందర్, కల్యాణ్‌కార్ శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, పొన్నాల కుమార్, మద్ది నరేందర్, కనకరాజు, ఆంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ

**గజ్వేల్ టౌన్, జనవరి 7 (ప్రభాతవార్త):** పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకుడు నాగరాజు సౌజన్యంతో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రతి మంగళవారం దాతల సహకారంతో హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహిస్తున్న పులిహోర పంపిణీ కార్యక్రమం అభినందనీయమని, ఈ రోజు మాకు పులిహోర పంపిణీ చేయడానికి అవకాశం కల్పించిన హనుమాన్ భక్త బృందం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోముల మహేందర్, రవీందర్, ప్రభాకర్, నాగరాజు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంనగర్ రాజీవ్ రహదారిపై ఆందోళన చేస్తున్న బిఆర్‌ఎస్ శ్రేణులు

## బిఆర్‌ఎస్ శ్రేణులు, రైతుల ఆందోళనలు, నిరసనలతో దద్దరిల్లిన సిద్దిపేట

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల సమయంలో రైతులకు రైతు భరోసా కింద రూ.15 వేలు అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పడంతో నియోజకవర్గంలోని రైతులు, బిఆర్‌ఎస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిఆర్‌ఎస్ పార్టీ పిలుపు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం చిన్నకోడూరు మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ రాజీవ్ రహదారిపై, సిద్దిపేట అర్బన్ మండలం బూర్గుపల్లిలో, నంగునూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట, సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ రోడ్డుపై, నారాయణరావుపేట మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో రోడ్డుపై బిఆర్‌ఎస్ శ్రేణులు, రైతులతో కలిసి చేపట్టిన ఆందోళనలు, నిరసనలు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, బిఆర్‌ఎస్‌కు, రైతులకు అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు. దీంతో సిద్దిపేట నియోజకవర్గం దద్దరిల్లింది. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా పథకం కింద రూ.15 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలన్నారు. రైతులకు అన్యాం చేస్తే బిఆర్‌ఎస్ అండగా ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఆయా కార్యక్రమంలో బిఆర్‌ఎస్ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు

**గజ్వేల్ టౌన్, జనవరి 7 (ప్రభాతవార్త):** ఈనెల 10వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 10వ తేదీ శుక్రవారం ఉదయం 5 గంటల నుండి ఆలయంలో ఉత్తర ద్వారం నుండి స్వామివారి దర్శనం ప్రారంభమవుతుందని, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

* రహదారి భద్రత సమిష్టి బాధ్యత
* రోడ్ సేఫ్టీ ఆడిట్ తప్పనిసరి
* మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 7 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకు అన్నిరకాల భద్రత చర్యలను తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్‌లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని, అతివేగం వల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. జిల్లా ఆరంభమయ్యే దగ్గరి నుండి ముగింపు ప్రాంతం వరకు పోలీస్, నేషనల్ హైవే, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ ద్వారా ప్రమాదాలు తరుచూ జరుగుతున్న ప్రాంతాలను, గత సమావేశాలలో చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రమాదాల నివారణకు కృషిచేయాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ముఖ్య ప్రదేశాలలో ప్రమాద సూచికలు, మలుపుల వద్ద స్పీడ్ లిమిట్ సూచికలు తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లా మీదుగా వెళ్తున్న నేషనల్ హైవే ప్రధాన రహదారి మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీని పైన నేషనల్ హైవే అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల కళాశాలల యాజమాన్యం యువతకు అవగాహన కల్పించాలన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం విశేష కృషి చేస్తుందని, ట్రాఫిక్ ఉల్లంఘనలకు, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తనిఖీలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పరిరక్షిస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ సర్దార్‌సింగ్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా రవాణా శాఖ అధికారి, మెదక్ మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాలోని పోలీస్ యంత్రాంగం తరపున డీఎస్పీలు, సీఐలు, నేషనల్ హైవే, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చుక్క రాములు

## ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాటం

### రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి:** నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రత్యామ్నాయ రాజకీయాలను ప్రజల ముందు ఉంచడానికి సిపిఎం మహాసభలు వేదిక కానున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిపిఎం ప్రజాల పక్షాన అనేక పోరాటాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తూ అనేక విజయాలు సాధించడం జరుగుతుందన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాల్గోవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జరిగే జీపు జాతను ఈనెల 19న సిద్దిపేట పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి ప్రారంభించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలలో ప్రచారం చేస్తుందన్నారు. 25న సంగారెడ్డి పట్టణంలోని జరిగే భారీ బహిరంగ సభకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎంపి బృందాకరత్ హాజరవుతున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు అముదాల మల్లారెడ్డి, రాళ్లబండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, కొంగర్ వెంకట్, కృష్ణారెడ్డి, రవికుమార్, బాలనర్సయ్య, అరుణ్‌కుమార్, రవీందర్, నవీన, శిరీష, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి బాంబులతో ఇంటిపై దాడి

### లక్ష్మాపూర్‌లో ఘటన

**రామాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త :** మంగళవారం అర్ధరాత్రి ఒక ఇంటిపై దీపావళి బాంబులతో దాడిచేసిన ఘటన రామాయంపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో రమేష్‌గౌడ్ అనే వ్యక్తికి చెందిన ఇంటిపై అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు దీపావళి బాంబులు ఒకచోట చుట్టి గడ్డి తగులబెట్టి ఇంటిపై వేశారు. దీంతో భారీ శబ్దం వచ్చి మంటలు చెలరేగడంతో వెంటనే బయటకు వచ్చిన ఇంటి సభ్యులు మంటలు ఆర్పివేశారు. ఇంటి పైకప్పు ధ్వంసం అయింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ బాలరాజు విచారణ చేపట్టారు. కొందరు వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేయడంతో పూర్తిస్థాయిలో విచారణ చేసి నిందితులను పట్టుకుంటామని అన్నారు.

## పశు గ్రాసం దగ్ధం..


దగ్ధమైన గడ్డివాము

**గుమ్మడిదల, జనవరి 7 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలో బుచిగల నర్సింలు ఇంటి ముందు ఏర్పాటుచేసుకున్న గడ్డి వాము ప్రమాదవశత్తు దగ్ధమైంది. ఈ మధ్య కాలంలోనే ఒక కట్ట వంద రూపాయలు చొప్పున పశువుల మేత కోసం సుమారు 400 కట్టలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. గడ్డివాముకు ఆనుకొని పెంపుడు జంతువు కుక్కను కట్టివేశారు. కుక్కకూ మంటలు అంటుకొని మృతి చెందింది. పశువుల కోసం తెచ్చుకున్న గడ్డి వాముతోపాటు ఎంతో ఆప్యాయతగా పెంచుకున్న కుక్క మృతి చెందడంతో రైతు కుటుంబం బోరున విలపించారు. ఈ దృశ్యాన్ని చూసిన చూపరులు కన్నీటి పర్యంతమయ్యారు. స్థానికులు వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. పేద కుటుంబం వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న నర్సింలు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని పలువురు కోరారు. సంఘటనా స్థలానికి నర్సాపూర్ అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చింది. అంతలోనే పశుగ్రాసం కాలి బూడిద అయిపోయింది. నర్సాపూర్ అగ్నిమాపక సిబ

## లారీ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు


మెదక్-చేగుంట రహదారిపై లారీ బోల్తా పడిన దృశ్యం

**చిన్నశంకరంపేట, జనవరి 7,ప్రభాతవార్త:** లారీ బోల్తాపడి డ్రైవర్‌కు గాయాలైన సంఘటన మండల పరిధి కొర్విపల్లి శివారులో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ నుండి చేగుంట వైపునకు లారీ కోళ్ల దానను తీసుకుని వెళ్తుండగా కొర్విపల్లి శివారు వద్దకు రాగానే ఆర్టీసిబస్సు లారీపైకి రావడంతో బస్సును తప్పించేక్రమంలో అదుపు తప్పి రోడ్డుకు అడ్డంగా పడింది. లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్ మహ్మద్ సోఫీను వాహనదారులు, స్థానికులు బయటకు తీశారు. డ్రైవర్ సోఫీకి స్వల్ప గాయాలయ్యాయి. మెదక్-చేగుంట ప్రధాన రహదారి కావడంతో వాహనాలు రోడ్డుకు ఇరువైపులా నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్ అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగిందని లారి డ్రైవర్ మహ్మద్ సోఫి తెలిపారు. లారి రోడ్డుపై కాకుండా రోడ్డు కిందవైపు పడితే పెద్ద ప్రమాదం జరిగేదని స్థానికులు తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

**శివ్వంపేట, జనవరి 7 (ప్రభాతవార్త) :** రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం లేని వృద్ధురాలు మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి కథనం ప్రకారం కొన్ని రోజుల నుండి చండి గ్రామ శివారులో వృద్ధురాలు మతిస్థిమితం లేకుండా తిరుగుతూ ఉండేదని ఈనెల 7వ తేదీన ఉదయం 6 గంటల సమయంలో చండి గ్రామ శివారులోని జెఎస్ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై వృద్ధురాలిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు, కాళ్లు చేతులకు బలమైన గాయలయ్యాయి వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు. సిబ్బంది ఎఫ్ఎం మధు, డ్రైవర్ ఆపరేటర్ రమేష్, వెంకటేష్, జానారెడ్డి, ఎస్.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి డిక్లరేషన్‌ను అమలు చేయండి : బిజెపి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న నేతలు

**అల్వాల్, జనవరి 7 ప్రభాతవార్త:** కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను తక్షణం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు భారతీయ జనతాపార్టీ నేతలు వినతి పత్రం అందించారు. జిల్లా ఓబిసి మోర్చా నేతలు మంగళవారం అల్వాల్ తహసీల్దార్‌ను కలిసి డిక్లరేషన్‌కు సంబంధించిన అంశంపై చర్చించారు. సీఎం కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నారా లేదా అనే విషయాన్ని స్పష్టం చేయాలని బిసి మోర్చా మాజీ అధ్యక్షుడు దండుగుల వెంకటేష్ కోరారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఈ అంశంపై ఎటువంటి చర్యలు ఇప్పటి వరకు లేక పోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు సుజాత, మల్లిఖార్జున్ యాదవ్, పద్మిని, ప్రకాష్ చౌదరి, ప్రదీప్, అజిత్ సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు వెంటనే అరెస్టు చేయాలి

**- ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్**

**అత్తాపూర్ జనవరి7,ప్రభాతవార్త :**

ధర్నా పేరుతో బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడం సిగ్గుచేటు అన్ని ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేష్ పేర్కొన్నారు.మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ...కాంగ్రెస్ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యాలయంపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి కార్యకర్తలపై దాడి చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని లేని యెడల బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతుందని హెచ్చరించారు.

## బిజెపి కార్యకర్తలపై దాడిని ఖండించిన బాల్ రెడ్డి

**అత్తాపూర్ జనవరి7,ప్రభాతవార్త :**

రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై అక్కడ ఉన్న కార్యకర్తలపై కాంగ్రెస్ గూండగిరిని తీవ్రంగా ఖండిస్తున్నానని బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరు సమావేశంలో మాట్లాడుతూ..రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవు అనడానికి ఈ ఘటన ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు.నిన్న మజ్లిస్ పార్టీ ఫేక్ హడావిడి పై తాము నిరసన తెలిపితే తమను అరెస్ట్ చేశారని,ఇప్పుడు కాంగ్రెస్ గూండాలు దాడి చేస్తే పోలీస్‌లు అసలు వారిని అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. పోలీస్ ప్రధాన కార్యాలయం,సెక్రటేరియట్,అసెంబ్లీ లాంటి ప్రాంతాలు కూతవేటు దూరంలో ఉండగా దాడి విషయం పోలీస్ లు ముందే తెలుసుకోలేకపోవడం విచిత్రంగా ఉందన్నారు.దాడి జరిగిన తర్వాత కూడా పోలీస్ లు కేవలం బీజేపీ కార్యకర్తలని భయభ్రాంతులకి గురిచేసే విధంగా ప్రవర్తించడం పోలీస్ వ్యవస్థ కే మాయని మచ్చ అని మండిపడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన దుర్ఘటనలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు గారికి తలపై బలమైన గాయం కావడంతో వారిని హుటాహుటిన నాంపల్లి కేర్ ఆస్పత్రికి తరలించడం జరిగిందని బిజెపి కార్యకర్తలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు వివిధ కేసులో పట్టుబడిన వాహనాల వేలం

**-ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ రావు**

**అత్తాపూర్ జనవరి7,ప్రభాతవార్త :**

ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ స్టేషన్‌లో నేడు(బుధవారం) ఉదయం 12 గంటలకు గతంలో గంజాయి,మద్యం అక్రమ రవాణా వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలు(2 ఆటోలు ,13 టూవెలర్స్‌ను వేలం నిర్వహించడం జరుగుతుందని ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్ పెక్టర్ దేవేందర్ రావు పేర్కొన్నారు.ఆసక్తిగల వారు వేలంలో పాల్గొని వాహనాల పొందగలరని తెలిపారు.

## శంకేశ్వర్‌బజార్‌లో సిసి రోడ్డు ప్రారంభం

**సైదాబాద్, జనవరి 7 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ శంకేశ్వర్‌బజార్‌లో రూ.14.70లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, కార్పొరేటర్ కొత్తకాపు అరుణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లోని బస్తీలు, కాలనీలలో మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాముఖ్యతను ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్న దర్శన్, కిషన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి ఆఫీసు ముట్టడికి తరలివెళ్లిన యూత్ కాంగ్రెస్ నేతలు

ఉప్పల్, జనవరి 7 ప్రభాతవార్త : ఎఐసిసి అగ్ర నేత ప్రియాంక ఐగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి పిలుపు మేరకు చేపట్టిన బిజెపి ఆఫీసు ముట్టడికి ఉప్పల్ నుంచి పలువురు నేతలు తరలివెళ్లారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ..బిజెపి మాజీ ఎంపి రమేష్ బిదురి చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపిని బిజెపి నుంచి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మల్లాపూర్ అధ్యక్షుడు జయంత్, కాప్రా అధ్యక్షుడు ప్రశాంత్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి సచిన్,బాపిరెడ్డి, వినేష్,పాషా, మహేష్, పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

### విద్యుత్ సమస్యలను తక్షణం పరిష్కరించండి : కార్పొరేటర్

**అల్వాల్, జనవరి 7 ప్రభాతవార్త:**

విద్యుత్ సమస్యలను అధికారులు తక్షణం పరిష్కరించాలని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. రాజీవ్ వీకర్ సెక్షన్, ఓల్డ్ అల్వాల్ తదితర ప్రాంతాలలో నెలకుని ఉన్న విద్యుత్ వైర్లు, స్తంబాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించి ప్రజలు నుంచి వచ్చిన ఫిర్యాదులు మేరకు ఆమె ఆయా కాలనీలలో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్ల అధికార యంత్రాంగం స్పందించాల్సిన అవసరం ఉందని శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎఇ సమ్మయ్య స్థానికులు సాజిద్, ప్రేమ్, యాదగిరి, రహమత్‌ఖాన్, ఆరీఫ్, హరీష్ నవీన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

### పరిమళా సోమేశ్వర్ రచనల్లో

## స్త్రీ మానసిక రాజకీయ అస్తిత్వ వాదనలు వినిపిస్తాయి

**చిక్కడపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:** లేఖిని రచయిత్రుల వేదిక నిర్వహణలో రచయిత్రి డాక్టర్ పరిమళా సోమేశ్వర్ సంస్మరణ సభ మంగళవారం జరిగింది. లేఖిని అధ్యక్షురాలు అత్తలూరి విజయలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో కార్యదర్శులు చెంగల్వల కామేశ్వరి, ఉమా కల్వకోట, నళిని ఎర్రా, సర్వమంగళ గౌరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిమళా సోమేశ్వర్ కుమారుడు డాక్టర్ మనోజ్, ఆమె సాహితీ ప్రయాణం, భార్యగా,తల్లిగా ఆమె క్రమశిక్షణతో పిల్లలని తీర్చిదిద్దిన విధానం ఎంతో ఉద్వేగంతో ప్రసంగించారు. ప్రముఖ రచయిత్రి గంటి భానుమతి, డాక్టర్ దేవేందర్ మారోజు. పరిమళా సోమేశ్వర్ రచనలపైన ప్రసంగించారు. డాక్టర్ దేవేందర్ వారి రచనలలోని మహిళాభ్యుదయం , మానసిక విశ్లేషణ, పాత్రల సృష్టి ఎంతో అద్భుతం అని, పరిమళా సోమేశ్వర్ రచనల్లో స్త్రీ మానసిక, కౌటుంబిక, సాంఘిక, రాజకీయ అస్తిత్వ వాదనలు వినిపిస్తాయని, ఆమె గొప్ప రచయిత్రి అని కొనియాడారు.

## మాదిగలకంటే మాలలు ఎక్కువ లబ్దిపొందారని నిరూపిస్తే "30 లక్షల రివార్డు



30లక్షల రివార్డు చెక్కుతో బత్తుల రాంప్రసాద్, రాజు వస్తాద్, రేంజర్ల రాజేష్ తదితరులు

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:**

తెలంగాణ ఆవిర్భావం నేటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సిడిడి, ఎస్సి కార్పొరేషన్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, సాంస్కృతిక రథసారథి సంస్థల్లో అమ్ములు అయిన పథకాలలో మాదిగల కంటే మాలలు ఎక్కువ లబ్ది పొందారని నిరూపిస్తే " 30 లక్షల రివార్డ్ " అందిస్తాం మాల సంఘాల సవాల్ విసిరాయి. ఈమేరకు మంగళవారం మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అత్యవసర సమావేశం నిర్వహించారు. దీనికి సమత సైనిక్ గల్ సౌత్ ఇండియా అధ్యక్షులు దిగంబరికామ్లే, ప్రజా గాయకుడు రేంజర్ల రాజేష్ ,ఆర్టీసీ మాల ఉద్యోగుల సంఘం నాయకులు దాసరి లక్ష్మయ్య రాజు వస్తాద్, ఆనపూసల వెంకటేష్‌లతోపాటు వివిధ మాల సంఘాల నాయకులు హాజరై మాట్లాడారు. ఎస్సి వర్గీకరణకు కొంత మంది బిసి నాయకులు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని కానీ మాలలను స్మగ్లర్లు అని మాట్లాడడాన్ని తీవ్రంగా తప్పు బట్టారు. అలాగే ఎస్సి వర్గీకరణ కొరకు ఉద్యమం చేసే వారు లేదా మద్దత్తు ఇచ్చే వారు మాలలపైన రకరకాల నిందలు వేస్తూ మాదిగలకు రావాల్సిన వాటాను మాలలు దొబ్బి తిన్నారంటు మాట్లాడుతూ ఉన్నారని అలాంటి గాలి మాటలు బంద్ చేయాలన్నారు. చేతనైతే గత పది సంవత్సరాల నుండి ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవ్వరికి ఎక్కువ అందయో పూర్తి వివరాలతో బయటపెట్టాలన్నారు. అంతే కాకుండా భవిష్యత్‌లోనూ మాలలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం ఉద్యోగ విభాగం అధ్యక్షులు చెట్లపల్లి అరుణ్ కుమార్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు రవీందర్, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర యువ నాయకులు చొక్కంపేట ఆంజనేయులు, జిల్లా నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### సనాతన ధర్మ స్థాపనకు బ్రహ్మకుమారీస్ నిరంతర కృషి : హైదరాబాద్ జోన్ డైరెక్టర్ కులదీప్

**సోషల్ మీడియా పోస్టులపై కోర్టు తీర్పు హర్షనీయం...**



సమావేశంలో పాల్గొన్న బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, జస్టీస్ ఈశ్వరయ్య తదితరులు

**గచ్చిబౌలి, జనవరి 7 ప్రభాతవార్త**

సనాతన ధర్మ స్థాపన కోసం బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నిరంతరం పాటుపడుతుందని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ జోన్ డైరెక్టర్ కులదీప్ బహెన్ అన్నారు. గతకొన్ని రోజులుగా సోషల్ మీడియాలో బ్రహ్మకుమారీస్ సంస్థకు వ్యవతిరేకంగా కొన్ని పోస్టులు వస్తుండడంతో తాము కోర్టును ఆశ్రయించామని, బ్రహ్మకుమారీస్‌కు వ్యతిరేకంగా ఉన్న పోస్టులను ఆన్‌లైన్ నుంచి డిలీట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈమేరకు గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైకోర్టు మాజీ చీఫ్ జస్టీస్ వి.ఈశ్వరయ్య, హైకోర్టు అడ్వకేటు సిహెచ్.జయక్రిష్ణలతో కలిసి విలేకరుల సమావేశంలో కులదీప్ బహెన్ మాట్లాడారు. గతకొన్ని రోజులుగా బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం మీద తప్పుడు ప్రచారం జరుగుతుందని, సోషల్ మీడియాలో తమ సంస్థ మీద బురదజల్లుతూ పోస్టులు పెడుతున్నారని అన్నారు. ఈ విషయమై తాము రెండు రోజుల క్రితం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించామని, సోషల్ మీడియాలో పెట్టిన తప్పుడు పోస్టులను వెంటనే డిలీట్ చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం హిందూ దేవి,దేవతలను నమ్ముతామని, సనాతన ధర్మాన్ని పరిరక్షించడం కోసం 1936-37లో బ్రహ్మకుమారీస్‌ను స్థాపించినట్లు తెలిపారు. అడ్వకేట్ జయక్రిష్ణ మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ సంస్థ మీద వస్తున్న అసత్య ఆరోపణలపై తాము గతంలనే పోలీసులను ఆశ్రయించామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో డిసెంబరు 12వ తేదీన, తెలంగాణలో డిసెంబరు 25వ తేదీన సైబర్ క్రైమ్‌లో తమ పిర్యాదులపై కొన్ని యూట్యూబ్ ఛానళ్లు, వ్యక్తుల మీద పోలీసులు కేసులు నమోదు చేశారని అన్నారు. ఈ విషయమై తాము కోర్టును ఆశ్రయించగా, నిరాధార ఆరోపణలతో ఆన్‌లైన్‌లో ఉంచిన వీడియోలను డిలీట్ చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు ఉమారాణి, అంజలీ, రజనీ, సరళ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి తొలగించాలి : తల్లమల్ల హసేన్



వినపత్రం సమర్పించిన దృశ్యం

**చిక్కడపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:** ఇటీవల పార్లమెంటు సమావేశంలో భారత రాజ్యాంగం 75 సంవత్సరాల కాలంలో రాజ్యాంగం అమలు అభివృద్ధి సంక్షేమం అంశం పైన రెండు రోజుల చర్చా సమయంలో అంబేద్కర్ గురించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్ పేరు చెప్పడం కంటే దేవుని పేరును పలుమార్లు తెలిస్తే మీరు స్వర్గంలోకం పోతారని మాట్లాడిన అంశాన్ని ఈ సభ్య సమాజం మొత్తం కూడా తీవ్రంగా ఖండిస్తుందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్ అన్నారు. దేశ అభివృద్ధి సంక్షేమం కోసం తన జీవితాంతం కృషి చేసిన అంబేద్కర్ను అవమానిస్తూ నిండు సభలో మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని, వెంటనే క్షమాపణలు తెలపాలి డిమాండ్ చేశారు. తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలని పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ నాయకత్వంలో సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రివర్యులు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జి కిషన్ రెడ్డి కార్యాలయ ఇన్చార్జి ఉమా శంకర్‌కు బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బల భాగ్యరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు తుర్క నరసింహ గారి సమక్షంలో వినతి పత్రం సమర్పించినారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి కంచరదాసు, ఆనందరావు జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నరస య్య కాసిమల్ల వెంకట నరసయ్య ఇట్టమల్ల బిక్షం పాల్గొన్నారు.

### తెలుగు సాహిత్యాన్ని మరో మలుపు తిప్పిన శ్రీశ్రీ : మధుసూదనాచారి



ప్రసంగిస్తున్న తెలంగాణ శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి

**చిక్కడపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:** తెలుగు సాహిత్యంలోకి వెలుగు కిరణంలా ప్రవేశించి, తెలుగువారి నరాల్లో ప్రవహించిన మహాకవి శ్రీశ్రీ అని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లోని కళాలలిత కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన ప్రముఖ తెలుగు కవి, విప్లవ కవి, సినీరచయిత శ్రీరంగం శ్రీనివాసరావు(శ్రీశ్రీ) యాదిలో కార్యక్రమం జరిగింది. సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ శ్రీశ్రీ సృష్టించిన కవితా ప్రభంజనం ఎందరినో తట్టి లేపిందని అన్నారు అయన రాసిన మహాప్రస్థానం కావ్యం ప్రభావం నుంచి నేటికీ బయటకు వచ్చిన రచయితలు కవులు లేరని అంత బలమైన ముద్ర తెలుగు సాహిత్యం పై అయన కవితలు వేశాయి అని వివరించారు. కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ గాయకుడు స్వరకిన్నెర చింతలపూడి త్రినాథ రావు, గాయని గరిమెళ్ళ సీత, గానసభ కమిటీ సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగిస్తాం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న పద్మారావుగౌడ్ తదితరులు

**సికింద్రాబాద్, జనవరి 7 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత పదేళ్ళ కాలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిరాటంకంగా కొనసాగిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీ డివిజన్ పరిధిలో మంగళవారం ఆయన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సితాఫలమండీ పరిధిలో కొత్తగా రూ.10 కోట్ల ఖర్చుతో నాలా విస్తరణ పనులకు ఆమోదం లభించిందని తెలిపారు. మహమ్మద్ గూడా వద్ద సివరేజ్ సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు జరపాలని పద్మారావు గౌడ్ ఆదేశించారు. ఈ సందర్భంగా మహమ్మద్‌గుడాలో రూ.8 లక్షల ఖర్చుతో సివరేజ్ లైన్ ఏర్పాటు పనులను, ఇందిరానగర్ కాలనీలో రూ.18 లక్షల ఖర్చుతో సీ.సీ. రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ సామల హేమ తో కలిసి ప్రారంభించారు. కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ సితాఫలమండీ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అధికారులు విద్యా సాగర్, నవ్య, స్వర్ణ లత, కౌశిక్, నాయకులు కరాటే రాజు, మహమ్మద్ గూడా, ఇందిరానగర్ సంక్షేమ సంఘాల నేతలు, బీ.ఆర్.ఎస్. నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు వర్సిటీకి ఎక్స్‌లెన్స్ అవార్డు..



అవార్డు అందుకుంటున్న వెలుదండ నిత్యానందరావు

**నిజాంపేట్, జనవరి 7, ప్రభాతవార్త**

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణా లోని అన్ని విశ్వవిద్యాలయాల కన్నా విభిన్నమైనది. తెలుగు భాష, సాహిత్యం, లలిత కళారంగాల విశ్వవిద్యాలయంగా గుర్తింపబడి విద్యారంగంలో ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని పొందింది. మంగళవారం నోవాటెల్ హోటల్ లో హైబిజ్ టీవీ వారు నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డు 2024 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన శాంతా బయోటెక్ అధినేత డా.వర ప్రసాదరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు పురస్కారాన్ని అందుకొని ప్రసంగిస్తూ.. సంప్రదాయ విశ్వవిద్యాలయంగా తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు భాష, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయాలనే కృతనిశ్చయంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలోని విద్యారంగ నిపుణులు సలహాలతో ప్రణాళికలను రూపొందించుకొని మరింత కృషి చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య హనుమంతరావు, మల్లారెడ్డి, విద్యాపీఠ్ వైస్ చైర్పర్సన్ డా.సిహెచ్. ప్రీతిరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు డా. బూర నర్సయ్యగౌడ్, నగరంలోని ప్రముఖ విద్యారంగ నిపుణులు పాల్గొన్నారు.

### రైళ్లపై రాళ్లు విసరడం నేరం : డిప్యూటీ మేయర్



**తార్నాక, జనవరి 7 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే రక్షణ దళం ( ఆర్‌పీఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం లాలాపేట్ రైల్వే బ్రిడ్జి వద్ద ఆపరేషన్ సమ్రక్ష పేరుతో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైళ్లపై రాళ్ల దాడులు, ట్రాక్ పై నుంచి దాటే సమయంలో జరుగుతున్న ప్రమాదల గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులను, ప్రజలు రైళ్లు నడుస్తున్న సమయంలో ఎక్కడ, దిగడం ప్రమాదకరమన్నారు. రైల్వే ట్రాక్‌లపై దాటడం ఎంతో ప్రమాదమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా రైల్వే భద్రతా సమస్యల కోసం 139 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని వివరిం చారు.ఈ సందర్భంగా ప్రయాణికులందరు భద్రంగా ప్రయాణం చేయడం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్‌పీఎఫ్ ఇన్స్‌పెక్టర్ బీఎస్. సరస్వత్, ఎస్సై. ఎం.వెంకట రెడ్డితో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నవయస్సుల్లోనే విచిత్రాలు

**-చిత్రాలు అమ్మి.. అనాథశ్రమానికి దానం..**

**-యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న కృష్ణకౌశిక్**



ఆనాథబాలలకు చిత్రాలు నేర్పిస్తున్న కౌశిక్

**శేరిలింగంపల్లి, జనవరి 7 ప్రభాతవార్త**

కళ కాసుల కోసం కాకుండా కళకోసమో.. సమాజ హితం కోసమో కొనసాగిస్తే అది ఆదర్శవంతమవుతుంది. ఆ కళాకారుడు పదిమందికి ఆదర్శవంతుడవుతాడు. అచ్చం అదే కోవకు చెందిన చిత్రకారుడుగా కృష్ణకౌశిక్ నిలిచారు. చిన్నతనం నుంచే అనేక గొప్పగొప్ప కళాఖండాలను చిత్రీకరిస్తూ ఆ విద్యార్థి అందరి దృష్టిని ఆకర్శిస్తున్నాడు.సమాజంలో పెరుగుతున్న టెక్నాలజీని సైతం కళల రూపంలో వాల్ ఆర్ట్‌గా రూపొందిస్తున్నాడు. తాజాగా ఓ సినిమాలో హీరో తగ్గేదేలేదు అంటూ చెప్పిన డైలాగు అచ్చం ఈ 14 ఏళ్ల బాలుడికి చెల్లుతుందేమోని అతని ఆలోచనల ప్రకారం ఇట్టే అర్థమవుతుంది. పూర్తి వివరాలలోనికి వెళితే.. గచ్చిబౌలి ప్రాంతంలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో చదువుతున్న నడుపల్లి కృష్ణ కౌశిక్ చిన్నతనం నుంచే డ్యాన్స్‌లోనూ, మంచి చిత్రాలను డ్రాయింగ్ రూపంలో వేయటంలోనూ తనకు సాటిలేదని అందరిచేత మన్ననలను పొందుతునా న్డు. ఇదే క్రమంలో పదో తరగతి చదువుతున్న కృష్ణకౌశిక్ ఒక మంచి ఆలోచనకు శ్రీకారం చుట్టాడు. తాను కమ్యూనిటీ ప్రాజెక్టు చేపట్టాలనే లక్ష్యంతో ఆనాథ పిల్లలకు వివిధ రకాల కళలకు సంబందించిన శిక్షణ ఇచ్చేందుకు సంక్పలించుకున్నాడు. ఇదే తరుణంగా ముందుకు అడుగులు వేస్తూ తనలో ఉన్న నైపుణ్యాన్ని స్థానిక చందానగర్‌లోని తపస్వీ ఫౌండేషన్ వారి ఆనాథ శరణాలయంలోని చిన్నారులతో కలిసి వారు నైపుణ్యాలు నేర్చుకునే విధంగా స్వల్ప విధానాల్లో కళాకృతులను నేర్పిస్తున్నారు.ఈ విధంగా కళాకృతులు నేర్చుకున్న వారు వేరొకరిపై ఆధారపడకుండా స్వతంత్రంగా సాగేందుకు తోడ్పాటు ఇచ్చినట్లు అవుతుందని కౌశిక్ చెబుతున్నారు. ప్రస్తుతం తాను గీసిన చిత్రాలను విక్రయించి ఆనాథాశ్రమానికి విరాళంగా ఇవ్వనున్నట్లు తల్లితండ్రులు సాయికృష్ణ,శ్రీదేశిలు పేర్కొన్నారు. కౌశిక్ చదువుతున్న పాఠశాలలో సైతం ఈ ఆంశాన్ని అందరూ తెలుసుకుని హ్యాట్యాఫ్ కౌశిక్ అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఐక్యతతోనే నాయీబ్రాహ్మణుల పురోభివృద్ధి

**-రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు అడిషనల్ కమిషనర్ సిఎల్ఎన్.గాంధీ**

**నాంపల్లి, జనవరి 7 ప్రభాతవార్త :** నాయీబ్రాహ్మణులు ఐక్యమత్యంతో ఉంటూ తమ సత్తా చాటుకుంటేనే వారి హక్కులు సాధించుకొని తదనుగుణంగా పురోభివృద్ధి సాధించగలరని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు అడిషనల్ కమిషనర్ సిఎల్ఎన్.గాంధీ అన్నారు. నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంఘం నూతన సంవత్సరం 2025 క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గాంధీ సంఘ రాష్ట్రాధ్యక్షుడు దేవరకొండ నాగరాజు, పారిశ్రామికవేత్త ఎల్.రాంబాబు తదితర నాయకులతో కలిసి క్యాలెండరును ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు మూల సుధాకర్, ప్రధాన కార్యదర్శి కె.యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్, కె.శ్రీనివాస్, రాష్ట్ర సహాయకార్యదర్శి రామచందర్, హరినాథ్, జయప్రభ, ఎస్.లక్ష్మీనారాయణ, నగేష్, గురప్ప, భూపాల్ రాజ్, మాధవి శ్యాంకుమార్‌లతోపాటు వివిధ వార్డుల అధ్యక్ష కార్యదర్శులు పెద్దసంఖ్యలో నాయీబ్రాహ్మణులు పాల్గొన్నారు.

### కళ్లకుకట్టిన హరవిలాసం కూచిపూడి నృత్యరూపకం



హరవిలాసం కూచిపూడి నృత్యరూపకంలో దృశ్యం

**రవీంద్రభారతి, జనవరి 7 ప్రభాతవార్త :**

ప్రముఖ కూచిపూడి నృత్యపాఠశాల అభినయవాణి నృత్యనికేతన్ వారి డా. వెంపటి చిన్నసత్యం నృత్యనాటకాల ఉత్సవం వెంపటి నాట్యమేధలో భాగంగా బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో గురువు చావలి బాలాత్రిపురసుందరి దర్శకత్వంలో దక్షయజ్ఞం, పార్వతీ కళ్యాణం కథాంశాలను కళ్లకుకడుతూ ప్రదర్శించిన హరవిలాసం కూచిపూడి నృత్యరూపకం అత్యంత అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేసింది. గురువు బాలాత్రిపురసుందరి నట్టువాంగం, డిఎస్‌వి.శాస్త్రి, మృధురవళిల గాత్రం, కె.రాజగోపాలాచార్య మృదంగం, ఆర్.దినకర్ వయోలిన్, విబిఎస్.మురళి వేణువు, కె.శశిధర్ వీణ. పి.సంగీతరావుల అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. శివునిగా శివాని, దాక్షాయణిగా శ్రీసౌమ్య, పార్వతిగా వైష్ణవి, దక్షరాజుగా అజయ్‌లు నటనకే జీవంపోశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు మంజుభార్గవి, ప్రముఖ కూచిపూడి నృత్యకారిణి, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ డా. తడకమళ్ల అనురాధ తదితరులు పాల్గొని కళాకారులను, నాట్యగురువు ఎంతగానో అభినందించి ఘనంగా సత్కరించారు.

### గుర్తు తెలియని వ్యక్తి చేతిలో మహిళ దారుణ హత్య

**నార్సింగి, జనవరి 7 ప్రభాతవార్త :** గుడిసెలో నిద్రిస్తున్న మహిళను గుర్తు తెలియని వ్యక్తి దారుణంగా హతమార్చాడు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ జి.హరికృష్ణారెడ్డి కథనం ప్రకారం... వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ ప్రాంతానికి చెందిన మొగులమ్మ అలియాస్ మౌనిక(35-40) 15.రోజుల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చింది. గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామం నర్సా రెడ్డి కాలనీలో ఓ గుడిసెలో నివసిస్తూ దినసరి కూలీగా పని చేస్తుంది. ఈ నెల 7.వ,తేదీన ఉదయం పక్కింటి వాళ్లు ఎంత పిలిచినా గుడిసెలో నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అనుమానం వచ్చి గుడిసె తలుపు తీసి చూడగా విగత జీవిగా పడి ఉంది. వెంటనే 100కు ఫోన్‌చేసి సమాచారం అందించారు. నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి గుడిసెలోని మహిళ మృతదేహంను పరిశీలించారు. మౌనిక మెడకు టవాల్‌తో ఉరి బిగించి దారుణంగా హతమార్చారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం వచ్చి మృతదేహం వద్ద ఆధారాలు సేకరించారు. గుడిసె పక్కనే ఉన్న ఇంటి వద్ద అమర్చిన సిసి కెమెరాలను పరిశీలించగా అందులో ఓ వ్యక్తి గుడిసెలోకి వెళ్లినట్లు కనిపించింది. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి వివరించారు. మహిళ వద్ద ఉన్న ఫోన్‌కు చివరి సారిగా ఎవరెవరు ఫోన్ చేశారో? కాల్ లిస్ట్ తీసి దాని ఆధారంగా కేసును దర్యాప్తు జరిపించి, వీలైనంత త్వరగా హంతకుడిని పట్టుకుంటామని వివరించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**జీడిమెట్ల, జనవరి 7, ప్రభాతవార్త**

నేడు బౌరంపేట్ సబ్ స్టేషన్ నుండి 11కేవీ కేవీఆర్ ఫీడర్ నేడు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కేవీఆర్ కాలనీ, స్ప్రింగ్వుడ్, జేఎన్ఎస్ విల్లాస్, స్టెల్లింగ్ హోమ్స్, ప్రణీత్ నేచర్ బౌంటీ, 11కేవీ బౌరంపేట్ విలేజ్ పీడర్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బౌరంపేట్ విలేజ్, ల్యాండ్ మార్క్ 2, కీర్తి హోమ్స్, అక్షయ్ డెవలపర్స్, బ్లూమ్స్, ప్రణీత్ మెడోస్, అలాగే బొల్లారం సబ్‌స్టేషన్ నుండి 11కేవీ మల్లంపేట్ ఫీడర్ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు మల్లంపేట్ గ్రామం, హైరైజ్ విల్లాస్, ఏపీఆర్ విల్లాస్. జీఐసీ విల్లాస్. డ్రీమ్ వ్యాలీ కాలనీ, గ్రీన్ పార్క్ కాలనీ, ఆకాష్ లేఅవుట్, మారుతీ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫర ఉండదని బౌరంపేట్ ఏఈ బి.సాయి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

### రాష్ట్ర స్థాయి సైన్సు ఎగ్జిబిషన్‌కు వెళ్లిన విద్యార్థులు



కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి

**చార్మినార్,జనవరి 7 ప్రభాతవార్త :**

రాష్ట్ర స్థాయి సైన్సు ఎగ్జిబిషన్‌కు ఎంపికైన హైదరాబాద్ జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 30 విద్యార్థులు జడ్జెర్లలో మూడు రోజులు పాటు జరుగుతున్న రాష్ట్ర స్థాయి సైన్సు ఎగ్జిబిషన్‌లో పాల్గొనటానికి వెళ్లారు.ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి మాట్లాడుతూ ఉత్తమ ప్రదర్శన చేసి జాతీయ స్థాయికి వెళ్లాలని అభినందిస్తున్నాని తెలిపారు.కాగా డిసెంబరు నెలలో హైదరాబాద్ నగరంలో జరిగిన జిల్లా స్థాయి ఇన్‌స్పెయిర్‌లో 14 మంది,బాల వైజ్ఞానిక రాజ్య స్థరియా వైజ్ఞానిక ప్రదర్శనలో 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారు .జడ్జెర్లలో ఈ నెల9 వ తేదీ వరకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి సైన్సు ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు రూపొందించిన పలు రకాల సైన్సు నమూనాలను ప్రదర్శనలో ఏర్పాటు చేయటం జరిగిందని హైరాబాద్ జిల్లా సైన్సు అధికారి ధర్మేందర్ తెలిపారు.

### వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

**చార్మినార్,జనవరి 7 ప్రభాతవార్త :** చార్మినార్ సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జనవరి నెల 10వ తేదీన అత్యంత వైభవంగా శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను నిర్వహించనున్నామని దేవాలయం ఆలయం ప్రతినిధి శృంగారం రమణా చార్యులు,అర్చకులు శృంగారం ఆత్రేయ చార్యులు తెలిపారు.శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను పురస్కరించుకుని మందిరంలో పలు భక్తి కార్యక్రమాలను నిర్వహించనున్నామని వారు తెలియజేశారు.10వ తేదీ శుక్రవారం వేకువ జామున 3.30 గంటలకు స్వామి వారికి అభిషేకం,4 గంటలకు తోమాల సేవా, 6గంటలకు నేత్ర దర్శనం,6.30 గంటలకు స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనం,అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు.జనవరి 12 వతేదీన నమ్మాళ్ వార్ పరమ పద మహోత్సవం,13న శ్రీ గోదాదేవి కళ్యాణం,15న కరినోము అతి వైభవంగా జరుగుతుందని వారు తెలియజేశారు.

### ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : శ్రీనివాస్ రెడ్డి



లక్ష్మీనమ గూడ బృందావన్ కాలనీలో పర్యటిస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాప్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి,జనవరి 7 ప్రభాతవార్త :**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ బృందావన్ కాలనీలో మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరతంరం కృషి చేస్తున్నాని తెలిపారు.పనులలో ఎటువంటి జాప్యం జరగకుండ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం రేణుక,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్ధన్,బిజెపి నాయకులు హనుమంతరెడ్డి,తలారి చిన్న పాండు,రంజిత్ సింగ్,రాజు,శంకర్ పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమని కావ్య కిషన్‌రెడ్డి, చిత్రంలో డాక్టర్ ఎన్.గౌతంరావు తదితరులు

**హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త**

అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో అటల్ బిహారీ వాజ్‌పేయి (ఏబీవీ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఏబీవీ ఫౌండేషన్ నిర్వహణలోని 15 సెంటర్లలోని కుట్టు మిషన్ల అల్లికలు, బ్యూటిషన్ తదితర అంశాలలో శిక్షణ పొందుతున్న ఔత్సాహిక మహిళలు ఈ పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో పాల్గొని వేసిన ముగ్గులను ఉద్దేశించి బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు మాట్లాడుతూ మహిళలంతా ఒకచోట చేరి ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని, అంతేకాకుండా సంస్కృతిని సంప్రదాయాన్ని ప్రతిబింబించే వేడుక ఈ సంక్రాంతి పండుగ అన్నారు. మహిళలు ఆర్థకంగా స్వశక్తిగా ఎదిగెలా ఏబీవీ ఫౌండేషన్ ఉపయోగపడుతుండడం సంతోషకరమణి అన్నాడు. ఏబీవీ ఫౌండేషన్ చైర్మన్ కావ్య కిషన్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే మహిళలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మహిళల కోసం మరిన్ని శిక్షణ సెంటర్‌లను త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. పోటీలలో పాల్గొన్న వారికి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, నీరజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి

## స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలి

### పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి

**గుమ్మడిదల, జనవరి 7 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సంసిద్ధం కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఎండగడుతూ అన్ని గ్రామాలలో సామాన్య ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మండలంలో ఉన్న సర్పంచులతో పాటు ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, మున్సిపల్ చైర్మన్, కార్పొరేటర్‌లతో సహా బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, నక్క వెంకటేష్‌గౌడ్, అభిశెట్టి రాజశేఖర్, తుపాకుల రాజు, మల్లేష్ గౌడ్, మొగులయ్య, దాసరి ఆంజనేయులు, సంగం శేఖర్ గౌడ్, మేడిపల్లి మురళి, గడ్డం హనుమంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, భూపాల్, శ్రీనివాస్, దోమడుగు శంకర్, ఫయాజ్ షరీఫ్, శ్రీనివాసరెడ్డి, వెంకట్రాంరెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## టిపిటిఎఫ్ డైరీని ఆవిష్కరించిన డిఆర్ఓ



డైరీ ఆవిష్కరిస్తున్న డిఆర్ఓ

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 7, ప్రభాతవార్త :** టిపిటిఎఫ్ డైరీని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజరాణి ఆవిష్కరించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో టి పి టి ఎఫ్ నాయకులతో కలిసి 2025 డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, విజయ భాస్కర్, మర్రి ప్రశాంతి, జిల్లా కార్యదర్శులు సుమలత, శ్రీనివాసా చారి, బాణోత్ రవీందర్, సీనియర్ నాయకులు గణేష్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. సర్వేలో విధులు నిర్వహించిన వారందరికీ హాజరు ధ్రువ పత్రాలు జారిచేయుటకు చర్య తీసుకోవాలని కోరారు.

## నాయీ బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 7, ప్రభాతవార్త:** నాయీ బ్రాహ్మణ కుల వృత్తిపై కేవలం నాయీ బ్రాహ్మణులకే హక్కును కల్పించాలని నాయీ బ్రాహ్మణ రాష్ట్రఅధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి రమేష్, కార్మిక శాఖ అధికారి యాదయ్య, మాజీ తాసిల్దార్ కిష్టయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ రజక వృత్తిని ఇతరులు నిర్వహించరాదని ప్రభుత్వం ప్రత్యేక జీవోను జారీ చేసిందని, క్షౌరవృత్తిని కూడా ఆ జీవో పరిధిలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివకాంతం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా రామ్, ముఖ్య సలహాదారులు సాయినాథ్, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షులు వీరన్న, వీరభద్ర అంజయ్య, మురళి, రవి, లక్ష్మణ్, మురళి, ప్రసాద్, చేర్యాల ఆంజనేయులు, పుల్కల్ అధ్యక్షులు హరీష్, చౌటుక్కూర్ అధ్యక్షులు గంగారం, సంగారెడ్డి మండల అధ్యక్షులు సాయినాథ్, కంది శ్రీకాంత్ మునిపల్లి నాగేష్, ఝరసంఘం సుభాష్, గుమ్మడిదల నర్సింలు, పటాన్చెరు రుకుమయ్య, సదాశివపేట్ రవి, కొండాపూర్ గోవర్ధన్, హత్నూర బిక్షపతి, లింగయ్య, మండల సభ్యులు శంకర్, రుక్మయ్య, వెంకటేశం, వట్టిపల్లి వీరయ్య, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చదువుతోనే బంగారు భవిష్యత్ : ఎఎస్ఐ



మాట్లాడుతున్న ఎఎస్ఐ పవన్‌కుమార్

**కోహెడ, జనవరి 7, ప్రభాతవార్త :** విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని.. పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోహెడ ఎఎస్ఐ పవన్‌కుమార్, హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య అన్నారు. కోహెడలోని కేజీబీవీ స్కూల్‌లో మంగళవారం మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, ఫోక్సో, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు, నూతన చట్టాలు, షీటీమ్స్ తదితర అంశాలపై నిర్వహించిన అవగాహనసదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని, అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళ భద్రత కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందించడం జరుగుతుందన్నారు. చెడు అలవాట్లుకు బానిసలు కాకుండా ప్రతి ఇక్కరూ చదువుపై దృష్టి సారించాలన్నార. మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుతోనే భవిష్యత్‌కు బంగారు బాటలు పడుతాయన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సీపీ కార్యాలయం షీట్ నంబరు 8712667434కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, హిమబిందు, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, భరోసా సెంటర్ సిబ్బంది హరిత, వినోద, సోని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైస్ ట్రాన్స్ ప్లాంటర్‌తో వరి నాటు సులభం

**సిద్దిపేట అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త :** రైస్ ట్రాన్స్‌ప్లాంటర్ వరి పొలంలోకి వరి నారును మార్పిడి చేయడానికి ఉపయోగించే ఒక ప్రత్యేక యంత్రమని..వరి నాటును చాలా సులభంగా వేస్తుందని మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనాథ్ అన్నారు. రైస్ ట్రాన్స్‌ప్లాంటర్ వరి సాగులో పెరుగుతున్న కూలీల సమస్యల నుంచి చక్కని పరిష్కారం చూపుతుందన్నారు. మండల పరిధిలోని బక్రిచెప్యాల గ్రామంలో సిక్కె ఉజవ్వ ట్రాన్స్ ప్లాంటర్ ద్వారా నాటువేసిన పొలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ట్రాన్స్ ప్లాంటర్ ద్వారా నాటు వేయడంతో చీడపీడల బెడద తక్కువగా ఉంటుందన్నారు. ట్రాన్స్‌ప్లాంటర్ ద్వారా నాటు వేయడంతో ఖర్చు కూడా తగ్గుతుందన్నారు.



వెలిమెల తండా వద్ద మోహరించిన పోలీసులు



434 సర్వేలో జెసిబిలతో పనులు చేపడుతున్న రియల్ ఎస్టేట్ బాధ్యులు

# వెలిమెలలో ఉద్రిక్తత...

### -సర్వే నంబర్ 434 వద్ద పోలీసుల మొహరింపు

### -తండా వాసులు, పోలీసుల మధ్య ఘర్షణ వాతావరణం

**రామచంద్రాపురం, జనవరి 7, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల తండా పరిధిలోని 434 సర్వే నంబర్‌లో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బిలా దాఖలు భూమిలో గిరిజనులు 4 దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనంసాగిస్తున్నారు. అయితే అధికారులు ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలుకుతూ తమకు చెందాల్సిన భూమిని అక్రమార్కులకు కట్టబెడుతున్నారని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం సర్వేనంబర్ 434 లో ప్రైవేటు సంస్థ వ్యక్తులు జెసిబి వాహనంతో పనులు చేసేందుకు రావడంతో విషయం తెలుసుకున్న గిరిజన రైతులు సంఘటన స్థలానికి చేరుకుని చేరుకుని అక్రమార్కుల ఆగడాలను అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలంకు చేరుకుని ఘర్షణ చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకున్నారు.

**అక్రమార్కులకు పోలీసుల సహకారం తగదు...**

4 దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూమిలో అక్రమార్కులు కబ్జా చేసేందుకు యత్నం చేస్తున్న రియల్ ఎస్టేట్ కంపెనీలకు పోలీసులు సహకరిస్తూ తమను బెదిరించడం, బౌన్సర్లను పెట్టి హంగామా చేస్తున్నా అడ్డుకోకపోవడం విడ్డూరంగా ఉందని గిరిజన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నామని, న్యాయస్థానాలు తమకుఅనుకూలంగా తీర్పుఇచ్చినా కోట్ల విలువ గల భూములను బడా బాబులకు కట్టబెట్టేందుకు అధికారులు వత్తాసు పలకడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. తమ భూములను కాపాడుకునేందుకు న్యాయ పోరాటం చేస్తామని గిరిజన రైతులు తేల్చిచెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గిరిజనులు భూముల వద్దనే భైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు : ఏవో

**శివ్వంపేట, జనవరి 7(ప్రభాతవార్త) :** ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి లావణ్య అన్నారు. మంగళవారంమండలంలోని మల్లుపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగులో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు మొక్కకి మొక్క 9 మీటర్ల దూరం ఉంటుందని ఆయిల్ ఫామ్ సాగుచేసిన నాలుగో సంవత్సరం నుండి నిరంతర దిగుబడి వస్తుందని ఆయిల్ ఫామ్ ధర పెరిగే అవకాశం ఉందని ఆయిల్ ఫామ్ సాగులో తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు రైతులు ఆయిల్ ఫామ్ సాగును సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భువనేశ్వరి, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధి అజయ్ పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ దేవాలయంలో మండలం పూజ

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 7:**

ఫరూఖ్‌నగర్ మండలపరిధిలోని మొగిలిగిద్దగ్రామంలోని సీతారామాంజ నేయ స్వామి దేవాలయంలో మంగళవారం 41రోజుల మండలంపూజలు ఘనంగా జరిగాయి. గణపతిహోమం, గణపతి, శిఖర కుంభాభిషేకం, వాస్తుహోమాలు, సీతారామాంజనేయస్వామి అభిషేకము,అర్చన, కుంభాభిషేకము, స్వామివారికి విశేషపూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, కేశంపేట మాజీ ఎంపీపీ ఎల్లనమోని రవీందర్‌యాదవ్, అర్చకులు నల్లాదూర్ శేషాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మహబుసుబాని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**కొడంగల్, జనవరి 7, ప్రభాతవార్త:**

కొడంగల్‌పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో వెలసిన మహబుసుబాని దర్గాలో మిలాద్‌కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. అజ్మీర్‌లోని ఖాజాగరీబన్ నవాజ్ 813వ గంధోత్సవాలను పురస్కరించుకొని మహబుసుబానిదర్గాలో మిలాద్‌కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకఫాతేహాలు నిర్వహించి భక్తులకు ప్రసాదవితరణ చేశారు. కార్యక్ర మంలో ఎస్ఎం. గౌసన్, హఫీజ్ ఆదిల్, కరీం, సయ్యద్ ఖైరత్, అశ్రఫీ, అసిఫ్‌ఖాన్, ఎస్ఎస్‌కే. నయ్యూం, ఇసాక్ పాషా, అబ్దుల్ జబ్బార్, అజార్, ఎస్ఎస్‌కే సలీం, అబ్దుల్ ఖాదర్, రహీం, జావిద్, మిలాద్‌కమిటీ సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.

## ఆంగ్లభాష నైపుణ్యాల శిక్షణకు ఎంపికైన విద్యార్థులు

**కొడంగల్ రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:**

కొడంగల్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులకు అరుదైన అవకాశం లభించింది. ఆంగ్లలో టీచింగ్ సెంటర్ ఇంగ్లీష్ లిటరేచర్ ఉస్మానియా యునివర్సిటీ వారు నిర్వహిస్తున్న ట్రైబల్ విద్యార్థు లకు ఆంగ్లబాష నైపుణ్యాలను పెంచేందుకుగాను నిర్వహిస్తున్న శిక్షణకు కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నెలరోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా కొడంగల్ ప్రభుత్వ డిగ్రీకళాశాలకు చెందిన ఎం.ప్రవీణ్, ఎం.బహదూర్‌లు ఎంపికకావడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీకళాశాలల్లో ఎంపికచేసిన 30మంది విద్యార్థుల్లో కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలనుంచి విద్యార్థులు ఎంపికకావడంపట్ల ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తంచేశారు.

## గొట్టిముక్కులలో ఘనంగా మైసమ్మ పండుగ

### -రంగమెక్కి భవిష్యవాణి వినిపించిన మాతంగి

**వికారాబాద్ రూరల్, జనవరి 7, ప్రభాతవార్త:**

వికారాబాద్ మండలపరిధిలోని గొట్టిముక్కులగ్రామంలో మంగళవారం మైసమ్మపండగ అంగరంగవైభవంగా జరిగింది. ప్రతిమూడు సంవత్సరా లకు ఒకసారి మైసమ్మ పండుగను ఆనవాయితీగా గ్రామస్తులు నిర్వహిస్తారు. గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో డప్పుచప్పుల మధ్య జోగినితో బోనం తీశారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మైసమ్మ దేవాలయం వద్ద మాతంగి గ్రామ భవిష్యవాణి వినిపించారు. అమ్మవారిని నమ్ముకుంటే ప్రజల పై ఆ తల్లి చల్లని చూపు ఉంటుందని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రజలు అంటు వ్యాధుల బారిన పడకుండా ఉంటారని భవిష్యవాణి వినిపించింది. అనంతరం పోతరాజుల విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాణిక్య రెడ్డి, సాయన్న, లాలయ్య, గోపాల్, బాల్ రాజ్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించండి

### ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్,

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 7:**

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని, ప్రమాదాల నివారణకు ప్రతి డ్రైవర్, ప్రతి వాహనదారుడు ప్రభుత్వ నిబంధనలు పాటిం చాలని షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్‌నాయక్, మోటర్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసు అన్నారు. మంగళవారం జాతీయరహదారుల రోడ్డుభద్రత మహోత్సవాల సందర్భంగా ఈప్రాంతంలోని అనేక పరిశ్రమలలో పనిచేస్తున్న వాహనాల డ్రైవర్లతో ప్రత్యేకసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరిగే పరిస్థితులను అర్థంచేసుకొని అందుకు కారణాలను చర్చించారు. హైవే ప్రమాదాలనివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గరిష్ఠ వేగపరిమితి ని అమలుచేయాలని, అధికవేగంతో ప్రయాణించే వాహనాలను సిసి టివిలద్వారా గుర్తించి జరిమానా లు విధించాలన్నారు. ప్రమాదకరమైన మలుపులు, స్కూల్‌జోన్లు, రోడ్డుపనులు జరుగుతున్న ప్రాంతాలలో హెచ్చరికల బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు క్వాలిటీని మెరుగుపరుస్తూ ఎప్పటికప్పుడు గుంతలను సరిచేయాలని చెప్పారు. సీట్‌బెల్టు, హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినా ప్రాణనష్టం నివారించవచ్చని, వీటిని కచ్చి తంగా పాటించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. హైవేలపై అత్యవసర మెడికల్ సెంటర్లు ఏర్పాటు చేయడం, ప్రమాదాలు జరిగిన వెంటనే వైద్యం అందించేందుకు అంబులెన్సు సేవలను అందుబాటులో ఉంచాలనికోరారు. కీలకప్రాంతా లలో సిసి టివి మానిటరింగ్ ఏర్పాటుచేసి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలన్నారు. మద్యంతాగి వాహనాలు నడిపేవారిపై కఠినచర్యలు తీసుకోవాలని, నిరంతరం డ్రంక్‌అండ్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహించా లని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంవీఐ ఫర్హాన్ పాల్గొన్నారు.

## సమాజ భద్రతలో మేము సైతం

### హాజీపల్లి ఆలయాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన జర్నలిస్టు బృందం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 7:**

ఫరూఖ్‌నగర్‌మండలంలోని హాజీపల్లిగ్రామంలో దేవాలయాలవద్ద సిసి కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించాలని గ్రామ మాజీ డిప్యూటీసర్పంచ్ సింగారం సుదర్శన్ కోరికమేరకు సీనియర్ జర్నలిస్టు శేరిబాయి గణేష్, అతని స్నేహితుడు పెంటారెడ్డి స్పందించారు. గ్రామంలోగల పోచమ్మ, మైసమ్మ ఆలయాలతోపాటు హనుమాన్ ఆలయంవద్ద రూ.38వేల ఖర్చుతో సిసి కెమెరాలు ఏర్పాటుచేయించారు. పట్టణ సిఐ విజయ్‌కుమార్, ఎస్ఐ బల్‌రాం నాయక్‌ల ఆధ్వర్యంలో సిసి కెమెరాలను ఏర్పాటుచేయగా, గ్రామస్థులు జర్నలిస్టు గణేష్, పెంటారెడ్డిలను అభినందించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటు వలన నేరాలను పూర్తిస్థాయిలో అదుపు చేయవచ్చని, సమాజభద్రత కోసం ప్రతి ఒక్కరు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఇ.ప్రవీణ్‌కుమార్, నవీన్‌కుమార్, శ్రీనివాస్, రామప్ప, శశిధర్, ప్రశాంత్, ప్రభాకర్, శంకర్, రాములు, మల్లేష్, అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్‌బితో నేలలో సూక్ష్మజీవుల విస్తరణ, మనుగడ

**బొంరాస్‌పేట్, జనవరి 7, ప్రభాతవార్త:**

జాతీయ ఆహారభద్రతపథకం (ఎన్ఎఫ్ఎస్ఎం)లో భాగంగా ఫాస్ఫేట్ సాలుబులైసింగ్ బ్యాక్టీరియా (పిఎస్‌బి) ఎరువులు అందుబాటులో ఉన్నాయని బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాల్లో అవసరం ఉన్న రైతులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తులసి అన్నారు. 50%సబ్సిడీతో 150ప్యాకెట్స్ రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పిఎస్‌బి పంటలు సులభంగా ఎరువులను తీసుకునేందుకు, కరగని ఫాస్ఫేట్‌ను కరిగిస్తుందని ఎరువుల ధర లో 25నుండి 40% తగ్గుతుందన్నారు. నేలలో పి205స్థాయిని పెంచడంతో పాటు నేల సారాన్నిపెంచి రసాయనఎరువుల వాడకాన్ని తగ్గిస్తుంది. నేలలో సూక్ష్మజీవుల విస్తరణకు, మనుగడకు సహాయపడుతుందన్నారు. నేలలో కరిగే బ్యాక్టీరియా చురుకైన రూపాన్ని అందిస్తుందని మట్టిలో చల్లిన వెంటనే పనిచేయడం ప్రారంభిస్తుందని తెలిపారు. అవసరమైన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్సులను తీసుకువచ్చి ఎరువులను తీసుకోవా లని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధగ్రామాల ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఆర్ఐలు అండ ఉంటే కంచెన్‌పల్లికి కష్టాలు రానట్లే.....!

### మెదక్ ఎంపి రఘునందన్ రావు



మాట్లాడుతున్న రఘునందన్‌రావు

**కౌడిపల్లి, జనవరి 7, ప్రభాతవార్త:**

దేశ ఎల్లలు దాటి జీవనం కొనసాగించినా తనను కన్న గ్రామాన్ని, మాతృభూమిని మరవకుండా అభివృద్ధికి కృషిచేసి రుణం తీర్చుకోవడంలో ముందంజలో పట్లోరి పౌండేషన్ ఉండటం అభినందనీయమని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్ రావు పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కంచెన్‌పల్లి గ్రామ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి ఎన్ఆర్ఐ పట్లోరి పౌండేషన్ వ్యవస్థాపకులు పట్లోరి బాలకిషన్‌రావు భారీ విరాళాన్ని ఎంపి చేతుల మీదుగా అందజేయడానికి ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపి రఘునందన్‌రావు హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన మెదక్ 18వ ఎంపి రఘునందన్‌రావుకు పట్లోరి పౌండేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ పూరోహితులు దేశాయిపేట మెట్టు రాములు శర్మ వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో హన్మాన్ ఆలయంలోకి ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ఎంపి చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిఈఓ రాధాకిషన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి ప్రసంగించారు. మారుమూల గ్రామంలో పుట్టి, ఆదే గ్రామంలో 10 వ తరగతి వరకు చదివి ఉన్నత చదువులు మహానగరంలో చదివి అమెరికా దేశంలో ఉద్యోగం పంపాందించుకుని అక్కడే స్థిరపడిన ఎన్ఆర్ఐలు గ్రామానికి అండగా ఉన్నంతవరకు కంచెన్‌పల్లికి కష్టాలు రావట్లేనని ఎంపి కితాబిచ్చారు. ప్రపంచ దేశ భాషాలల్లో కెల్ల తెలుగు భాష కమ్మదనం ఎందులో ఉండదని, అలాంటింది ఎన్ఆర్ఐలు మాతృభూమిని మరవక అభివృద్ధికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలకు రూ. 51 వేల నుండి రూ. లక్ష వరకు విరాళాలు అందజేయడం, పాఠశాలల అభివృద్ధికి తమవంతు ఆర్థిక సహాయాలు చేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. సొంత ఊరిలోని ఉన్నత పాఠశాల నూతన భవనానికి పౌండేషన్ సిబ్బంది దగ్గరుండి రూ. 60 లక్షలతో తరగతి గదులను నిర్మిస్తామని చెప్పడం అభినందనీమన్నారు. తనవంతుగా రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరీ చేయిస్తానని ఎంపి హామి ఇచ్చినారు. అనంతరం శ్రీ హన్మాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎంపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, మండల పార్టీ అధ్యక్షులు రాఖేష్, గ్రామ పెద్దలు, పట్లోరి పౌండేషన్ చైర్మెన్ పట్లోరి బాలకిషన్ రావు, పౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై నిర్వహించిన రంగోలీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

## విద్యార్థులకు రంగోలీ పోటీలు

**వెల్దుర్తి, జనవరి 7 ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. తదనంతరం విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రత నియమాలు, రోడ్డు భద్రతకు సంబంధించిన గుర్తులు, చిహ్నాలపై రంగోలీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని, హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. మొబైల్ ఫోన్స్ ఉపయోగించి డ్రైవ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, నవనీత, అమూల్య, రాధిక, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

**గజ్వేల్ టౌన్, జనవరి 7 (ప్రభాతవార్త):** భద్రాచలంలో ఈనెల 10వ తేదీన జరుగనున్న ముక్కోటి ఏకాదశికి సంబంధించిన కరపత్రాలను, గోడ పత్రికలను గజ్వేల్‌లోని శ్రీ రామకోటి భక్త సమాజం అధ్యక్షుడు రామకోటి రామరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ఆవిష్కరించారు.

## కన్నాయాదవ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**గజ్వేల్, జనవరి 7 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొనమైన కన్నాయాదవ్ తండ్రి మల్లయ్య మంగళవారం ఉదయం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్‌తో పాటు బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య తదితరులు కన్నాయాదవ్‌ను పరామర్శించి ఓదార్చారు. వారితో పాటు మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి.షరీఫొద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, వర్గల్ మాజీ ఎంపిపి మోహన్, నిమ్మ రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్సిసెల్ అధ్యక్షుడు శివులు, గుండు లక్ష్మణ్, మామిడి సురేష్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, శ్రీరామ్ సంతోష్, మామిడి రమేష్‌గౌడ్, నాచారం మాజీ డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్, పూదరి నర్సింలు పరామర్శించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, జనవరి 7 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కులను బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందగా పెద్దమొత్తంలో ఖర్చు కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు పెట్టుకోగా మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ సహకారంతో మంజూరైన చెక్కులను వారికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాం సాగుపై అవగాహన

**చిన్నశంకరంపేట, జనవరి 7,ప్రభాతవార్త:** పట్టణంలోని రైతు వేదిక భవనంలో బుధవారం అయిల్ ఫాం సాగుపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు హార్టికల్చర్ మండల ఫీల్డ్ ఆసిస్టెంట్ సుజాత మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ రాయితీపై చెట్ల సాగు వంటి అంశాలను ఉద్యావనశాఖ డీహెచ్ఎస్‌వో ప్రతాప్ సింగ్, అయిల్ ఫాం సాంకేతిక నిపుణులు డా రంగనాయకులు, ప్రాజెక్టు మేనేజర్ కృష్ణ, ఏవో లక్ష్మీ ప్రవీణ్‌లు అవగాహన కల్పిస్తారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**కొమురవెల్లి, జనవరి 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపి నిధులతో గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలంలోని మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. హైమాస్ట్ లైట్ మంజూరుకు కృషి చేసిన జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

**సిద్దిపేట రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని..బిఆర్ఎస్ భ్రమలోంచి అధికారులు వాస్తవంలోకి రావాలని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా సమీపంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలను వారు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని, కూరగాయలు,వంట గదిని, వంట సామాగ్రిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు, వార్డెన్లు కావాలనే కాంగ్రెస్ నప్రభుత్వాన్ని బద్ నామ్ చేసేలా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకుల కనుచూపుమేరలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది, వార్డెన్లు పనితీరును మార్చుకోవాలన్నారు. లేదంటే మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, కొండా సురేఖ్, దామోదర రాజనర్సింహాల ద్వారా సిఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకులాలు, హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించాలన్నారు. నూతన మెనూ ప్రకారం పిల్లలు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు లక్ష్మీ, శ్రీనివాస్‌రెడ్డి, పాండు, కలీం, గయాజుద్దీన్, అక్బర్, చోటా అజ్మత్, రాజశేఖర్‌రెడ్డి, కవిత, వనజ, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదతో రైతులకు, ప్రజలకు తప్పని తిప్పలు

**బెజ్జంకి, జనవరి 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు తోటపల్లి, వీరాపూర్, గాగిళ్లాపూర్,దాచారం ఆయాగ్రామాల్లో వందల సంఖ్యలో కోతులు గుంపుగా సంచరిస్తూ చేతికొచ్చిన మొక్కజొన్న, వేరుశనగా పంటలపై దాడి చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి అందివచ్చిన పంటను కోతుల భారీ నుంచి రక్షించుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కోతలను తరమడానికి ఎన్ని ప్రయత్నాలు చేసిన ఫలించడం లేదన్నారు. కోతులు గుంపులు గుంపులుగా వచ్చి ఇల్లు. పంటపొలాలలు అనే తేడా లేకుండా చొరబడి భీభత్సం సృష్టిస్తున్నాయని ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోతల బెడద తీవ్రంగా మారడంతో రైతుల కంటిమీద కునుకు లేకుండాపోతుంది. మండల కేంద్రంలో తహశీల్దార్, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, ఆసుపత్రి, పోలీసు స్టేషన్ వెళ్లే మార్గంలో కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కోతులబెడదనుంచి రక్షించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.



పంట పొలాల్లో తిరుగుతున్న కోతులు

# ఆరోగ్య పరిరక్షణపై 'గీతం'లో అంతర్జాతీయ సదస్సు

**పటాన్‌చెరు, జనవరి 7,ప్రభాతవార్త:** గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ మరో అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు సమాయత్తమవుతోంది. ఫార్మాస్యూటికల్, హెల్త్ సైన్సెస్‌లో సమీకృత పోకడల్లు అనే అంశంపై ఫిబ్రవరి 12 నుంచి 14వ తేదీ వరకు, మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్‌పాఠక్, డాక్టర్ ఆశిష్ ఆర్ ద్వివేది మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. విశ్వవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి గౌరవనీయమైన విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఫార్మాస్యూటికల్, కెమికల్, బయోలాజికల్, హెల్త్ సైన్సెస్ లలో సమగ్ర పరిశోధనా పోకడల తాజా పురోగతులపై చర్చించనున్నట్టు తెలియజేశారు. ఆయా ప్రముఖుల వినూత్న ఆలోచనలను ఇతరులతో పంచుకోవడానికి ఒక వేదికను రూపొందించడం లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నామని చెప్పారు. సహజ, ఆరోగ్య శాస్త్రాలలో సమకాలీన పురోగతులు, సవాళ్లపై అమూల్యమైన అవగాహనను కల్పించడమే గాక, ఈ సదస్సులో ప్లీనరీ సెషన్‌లు, కీలక ప్రసంగాలు, విశిష్ట నిపుణులతో చర్చలు ఉంటాయన్నారు. ప్రముఖ అంతర్జాతీయ వక్తలు అమెరికా (కాలిఫోర్నియా) లోని చాప్ మన్ విశ్వవిద్యాలయం ఫార్మసీ ప్రొఫెసర్ కీకావన్ పరంగ్, శ్రీలంకలోని వయాంబ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ ఎస్. జీవత యాపరన్, సింగపూర్ లోని నాన్యాంగ్ సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గావో యోంగ్గుయ్, మలేషియాలోని అంతర్జాతీయ వైద్య విశ్వ విద్యాలయం ఆచార్యుడు డాక్టర్ త్యాగరాజన్ మాధేశ్వరన్, అమెరికాలోని సైటోమ్‌ఎక్స్ థెరప్యూటిక్స్ కు చెందిన డాక్టర్ రాఘవ శ్రీరామనేని, క్రోయేషియాలోని రూడర్ బోస్కావిక్ ఇన్ స్టిట్యూట్, ఇన్ఫర్మేషన్ అండ్ కంప్యూటింగ్ సెంటర్ కు చెందిన డాక్టర్ జురికా నోవాక్, దక్షిణ కొరియా చుంగ్ ఆంగ్ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ గంగరాజు గెడ్డ తదితరులు పాల్గొని, తమ నైపుణ్యాలను సదస్యులతో పంచుకుంటారని వివరించారు. యువ శాస్త్రవేత్తలు తమ పరిశోనలను ప్రదర్శించడానికి, గుర్తింపు పొందేందుకు, ఉత్తమ పోస్టర్, బెస్ట్ ఓరల్ ప్రెజెంటేషన్, గౌరవనీయమైన యంగ్ సైంటిస్ట్ అవార్డులతో సహా ప్రతిష్టాత్మక అవార్డుల కోసం పోటీపడేందుకు కూడా ఈ సమావేశం ఒక అద్భుత అవకాశంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఫార్మాస్యూటికల్, హెల్త్ సైన్సెస్ లో సమగ్ర ధోరణులపై పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నామని, ఎంపిక చేసిన పత్రాలను స్కోపస్‌ఇండెక్స్డ్ జర్నల్ తో పాటు కాన్ఫరెన్స్ అబ్ స్ట్రాక్ట్ బుక్ లెట్ లో ప్రచురిస్తామని వారు తెలిపారు. అవసరమైన వారికి రోజువారీ అద్దె ప్రాతిపదికన వసతి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

పేర్ల నమోదు, రుసుము, ఇతర వివరాల కోసం డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ ఆశిష్ ఆర్ ద్వివేదిలను సంప్రదించాలని, ఈమెయిల్ చేయాలని సూచించారు.



లింక్ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేతలు

## లింక్ రోడ్డు పనులను పరిశీలించిన నేతలు

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పేట్‌లోని శ్రీవెంకటేశ్వర ఆలయం నుంచి ఆర్టీసిడిపో, డిఎస్పీ కార్యాలయం మీదుగా చాంద్‌ఖాన్‌ప్లి నుంచి కంగ్గి వరకు ఏర్పాటు చేస్తున్న రోడ్డును మంగళవారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ పార్టీశ్రేణులతో కలిసి పరిశీలించారు. నాణ్యతగా రోడ్డును నిర్మించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింలు, రామకృష్ణ, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరిరెడ్డి, నాయకులు నగేష్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజ అమ్మితే ఐదేళ్ల జైలుశిక్ష : ఎస్ఐ



పతంగులు, మాంజ అమ్మే దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రాజశేఖర్

**న్యాల్‌కల్, జనవరి 7, ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని గాలిపటాలు(పతంగులు) విక్రయించే వ్యాపారులు చైనా మాంజను అమ్మకానికి పెట్టరాదని ఎస్ఐ చల్లా రాజశేఖర్ హెచ్చరించారు. మంగళవారం న్యాల్‌కల్‌తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో పతంగులు, మాంజ దారాలు విక్రయిస్తున్న దుకాణాలను పోలీసు సిబ్బందితో కలిసి ఎస్ఐ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ చైనా మాంజతో ప్రజల ప్రాణాలకు ప్రమాదమన్నారు. ప్రమాదకరమైన చైనామాంజను ప్రభుత్వం నిషేధించిందని పేర్కొన్నారు. వ్యాపారులు దుకాణాల్లో చైనా మాంజ అమ్మితే 5 సంవత్సరాలు జైలుశిక్షకు గురవుతారని హెచ్చరించారు. దుకాణాల్లో చైనా మాంజ అమ్ముతున్నట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ చల్లా రాజశేఖర్ వివరించారు.

## సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**రామాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం రామాయంపేట తహసీల్దార్ రజినికి బీసీ డిక్లరేషన్ మీద మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఎలక్షన్ల ముందు కామారెడ్డిలో జరిగిన బహిరంగసభలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌లో 27 శాతం నుండి 42 శాతానికి పెంచుతానని బహిరంగ సభలో మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జరగబోయే స్థానిక ఎలక్షన్లలో ఈ 42 శాతం ప్రవేశపెట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లకు పోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ పట్టణ అధ్యక్షులు దువ్వెనపల్లి నాగరాజు, మండల పార్టీ ఓబీసీ అధ్యక్షులు బక్క యాదగిరి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వెలుముల రమేష్, బిజెపి రామాయంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం అవినాష్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు వెలుముల సిద్దరాములు, నితిన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట బంద్ విజయవంతం



బైపాస్ రోడ్డు వద్దంటూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

**రామాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మంగళవారం వర్తక, వ్యాపార సంస్థలు స్వచ్ఛంద బంద్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మెదక్ టు ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రామాయంపేట మండల పరిధిలో బైపాస్ రోడ్ నిర్మాణం చేయడంతో వ్యాపారస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బైపాస్ రోడ్ నిర్మాణంవల్ల వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని, రామాయంపేట అభివృద్ధి కుంటుపడుతుందని, గతంలో నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రామాయంపేట ప్రస్తుతం చిన్న మండలంగా మారి అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బైపాస్ రోడ్డు నిర్మాణం కాకుండా గతంలో ఉన్న రహదారినే విస్తరణ చేసి జాతీయ రహదారిగా కొనసాగించాలని తద్వారా రామాయంపేట అభివృద్ధి చెందుతుందని వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు. బైపాస్ రోడ్ నిర్మాణం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. బందు సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి పోలీసులు ముందు చర్యలు చేపట్టారు. బందు విజయవంతం చేసినందుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుధ్య కార్మికుల సమ్మెబాట

**చిన్నశంకరంపేట, జనవరి 7,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల పారిశుద్ధ కార్మికులు సమ్మె చేయనున్నారు. గత 5 నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 10వ తేది నుండి నిరవదిక సమ్మె చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఎంపీవో గిరిజా రాణికి సమ్మెనోటిసు అందించారు. వివిధ గ్రామాల పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



ఎంపీవో గిరిజా రాణికి సమ్మె నోటిసు అందిస్తున్న పారిశుద్ధ కార్మికులు



రోడ్డు భద్రతపై రంగోలీ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

## రోడ్డు భద్రతపై రంగోలీ పోటీలు

**కొల్చారం, జనవరి 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతకు సంబంధించిన వాటిపై రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 6, 7, 8వ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారికి ఉన్న ఆలోచనలను చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోధ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, యాదగిరి, సుకన్య, కమల, మాధవి, సుధారాణి, త్రిజట, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**కొండపాక, జనవరి 7, ప్రభాతవార్త :** కొండపాక బాలుర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతిలో 2025-2026 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం అ రెసిడెన్సియల్ స్కూల్ ప్రిన్సిపల్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బోనఫైడ్, కులం, అధార్ కార్డు, నివాసం, ఫోటోతో మీ సేవలో ఫిబ్రవరి ఒకటవ తేదిలోపు రూ॥ 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టిజిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ఐఈఎస్, ఎంజెపిటిబి, సిడబ్ల్యుఆర్ఎస్ఐఈఎస్, టిఆర్ఐఎస్ సంస్థల కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉంటుందని అయన తెలిపారు. మరిన్ని వివరాలకు స్థానికంగా ఉన్న గురుకుల ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని కోరారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ సాయిలు

**నాగల్‌గిద్ద, జనవరి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గాయత్రి పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఎస్ఐ సాయిలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయిలు మాట్లాడుతూ అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్‌పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, అపరిచితులకు తమ ఆదార్‌కార్డు, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఓటిపిలు చెప్పవద్దని పేర్కొన్నారు. సైబర్‌సమస్యలు ఎదురైతే 1903ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ హనుమంతరావు పాటిల్, పాఠశాల ప్రిన్సిపల్ సంగమేశ్వర్, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

**గుమ్మడిదల, జనవరి 7 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన మోతే నర్సింలు కొన్ని రోజుల క్రితం ప్రమాదంలో గాయపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మంగళవారం ట్రస్ట్ సభ్యులతో కలిసి బాధితుడుని పరామర్శించారు. అనంతరం అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మొగులయ్య, సత్యనారాయణ, వెంకట్, రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఉషన్న రాజు, ఆంజనేయులుయాదవ్, మచ్చేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, బాలరాజ్‌యాదవ్, బీరప్పయాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక నాయకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణపై అవగాహన
### -కళాకారులచే ఆటపాటలతో కొనసాగిన ర్యాలీ

**గుమ్మడిదల, జనవరి 7 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలో, బొంతపల్లి గ్రామ పరిధిలో మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఉమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని డ్రగ్స్ నివారణకు బొంతపల్లి కమాన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. యువత మద్యం, గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని జానపద కళాకారుల గీతాలతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు జన చైతన్య కళా సంస్థ నాయకులు వి.ఎం. ఎల్లయ్య, మంద భాస్కర్ రెడ్డి, చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, సరెడ్డిగారి భిక్షపతి రెడ్డి, కళాకారులు రవి, శ్రీకాంత్, కృష్ణ పాండు, యువజన నాయకులు యం .ప్రసాద్, విష్ణు వర్ధన్, సుదర్శన్, యం. రమేష్, రవి, బొంతపల్లి నూతన హమాలీ సంఘం నాయకులు కృష్ణ, శ్రీకాంత్, దాసు, ఏడుకొండలు, శేఖర్, ఈశ్వర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్స్ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2025 సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం ఎంఈవో కార్యాలయంలో ఆవిష్కరించారు. మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్, నిజాంపేట మండల విద్యాధికారి సాంగని యాదగిరిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రామాయంపేట మండల అధ్యక్షులు మన్నె వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి సంతోష్, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజ్‌గౌడ్, నవీన్‌గౌడ్, యూనియన్ బాధ్యులు ప్రవీణ్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ కృషి
### -మెదక్ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్



ఎస్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట్, జనవరి 7 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ కృషి చేస్తుందని మెదక్ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్, ప్రధానకార్యదర్శి పోచయ్య అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట మండల పరిధిలోని మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు బి.శ్రీనివాస్, మండల విద్యాధికారి వెంకటేశంలు ఎస్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే పోరాటాలు కొనసాగిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు నందయ్యగారి శ్రీనివాస్, బాధ్యులు రాధా కిషన్, కుమార్, ఆనంద్, వెంకట్, శేఖర్ గౌడ్, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన



మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కొల్చారం, జనవరి 7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే కార్యక్రమంలో భాగంగా మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిక కేంద్రం, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ నాగమణి మాట్లాడుతూ వర్క్ ప్లస్ అరేంజ్‌మెంట్, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, బ్యాల వివాహాల గురించి ఆశ మహిళలకు వివరించామన్నారు. అలాగే పోక్సోయాక్ట్ గురించి వివరించారు. అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్‌లు 181, 1098, 100లను ఉపయోగించుకోవాలని. సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్‌ల గురించి వివరించారు. రమేష్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ గురించి వివరించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత టీమ్ జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, ఫైనాన్షియల్ లెటర్స్ (ఎఫ్ఎల్) రమేష్, కొల్చారం పీహెచ్‌సీ డాక్టర్ రమేష్ నాయక్, డాక్టర్ సారిక ఎంఎల్‌హెచ్‌పీ, మదన్మోహన్ ఎంపీహెచ్‌ఈవో, ఏసుమని పీహెచ్‌ఎన్, మార్త సూపర్వైజర్, ప్రియాంక గ్లోరీ, ఎంఎల్‌హెచ్‌పీ ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, జనవరి 7 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలని మైత్రి ఫౌండేషన్, ఏబీవీపీ సంఘాల నాయకులు తెలిపారు. స్వామి వివేకానంద 162వ జయంతి పురస్కరించుకొని గుమ్మడిదల గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు వివేకానంద మైత్రి ఫౌండేషన్, ఏబీవీపీ సంఘాల సంయుక్త నాయకుల ఆధ్వర్యంలో వివేకానంద జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయస్సు నుండే ప్రపంచ దేశాలకు భారత దేశ గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్, సభ్యులు నవీన్ సాగర్, శ్రీకాంత్, ఏబీవీపీ రాష్ట్ర మీడియా కో కన్వీనర్ ఉదయ్ సాగర్, మణికంఠ, శివ, మణి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

**జహీరాబాద్ (మొగుడంపల్లి), జనవరి 7, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలానికి చెందిన వారికి మంగళవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు 1లక్ష 22వేల రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబసభ్యులకు అందచేశారు. విట్టునాయక్ తండాకు చెందిన చందుకు రూ. 46,500, మొగుడంపల్లికి చెందిన పాషామియాకు రూ.43,500 సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యఓఉలు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి ఉత్సవాలు

**అల్లాదుర్గం, జనవరి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కొలువున్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 8వ తేదీనుంచి ఏకాదశి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అర్చకులు శీలం కోట ప్రవీణ్‌శర్మ తెలిపారు. ఈ నెల 8,9,10వ తేదీలలో ఆలయంలో సుదర్శన హోమం, శ్రీనివాస్ కళ్యాణోత్సవం, గరుడ వాహన సేవ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ బాధ్యులు తగు ఏర్పాట్లు చేసినట్లు అర్చకులు వివరించారు. ఆలయంలో నిర్వహించే సదుర్శన చక్ర హోమానికి రంగంపేట పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతిస్వామి హాజరవుతున్నారని చెప్పారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకుని వెంకటేశ్వరుడి కృపకుపాత్రులు కావాలని అర్చకులు శీలంకోట ప్రవీణ్‌శర్మ సూచించారు.

## తెగుళ్లను నివారిద్దాం-అధిక దిగుబడులు సాధించుకుందాం

**ఝరాసంగం, జనవరి 7, ప్రభాతవార్త:** సాగుచేస్తున్న పంటలకు సోకిన, సోకనున్న తెగుళ్లను నివారించుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణాపూర్‌లో మొక్కజొన్న పంటను ఏఓ వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంట 30 నుంచి 40 రోజుల వయసులో ఉందని, పంటకు కాండం తొలుచు పురుగు తెగులు సోకిందని, దీని నివారణకు క్లోరాంత్రనిలిప్రిల్ 300 మిల్లీ లిటర్లను 200 లీటర్ల నీటిలోకలిపి, 25 నుంచి 30 రోజుల వ్యవధిలో కార్బోఫ్యురేన్ గుళికలు ఎకరానికి 3 కిలోలు ఆకుల సుడిలో వేయాలన్నారు. పెనుబంక తెగులు నివారణకు డిమెత్తోయేటి ఎకరానికొ 200 గ్రామాలును 200 లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కత్తెర పురుగు తెగులు ఇది సుడిలోని ఆకులను పూర్తిగా కత్తరించి వేస్తుందని, తెగులు నివారణకు ఈమావెక్టిన్ బీజోనేట్ 400 గ్రాముల చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని ఏఓ వెంకటేష్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణ అధికారి సంపత్, రైతు సంగమేష్, వీరన్న, హనుమంత్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సర్ సివి రామన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుక

**హుస్నాబాద్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త :** పట్టణంలోని సర్ సివి రామణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా వారు వివిధరంగులతో ముగ్గులు వేసి అందరిని అలరించారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు చందన, వైష్ణవి, వెన్నల, తేజస్విని, వర్షిత, హిమాన్సిక, వర్షిని, సాన్వి, సంతోష్, అభిరామ్‌లకు అధ్యాపకులతోకలసి ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సందర్భంగా జరుపుకునే పండగనే సంక్రాతి పండగ అని ఈ మూడు రోజులు నిర్వహించుకునే భోగి, సంక్రాతి, కనుమ పండగలను ప్రతీ ఒక్కరు ఆనందోత్సహాల మద్య జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లి తండ్రులతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంపై దాడి చేయడం అమానుషం

**టేక్మాల్ జనవరి,7 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ (బిజెపి) నాంపల్లి కార్యాలయం పై దాడి చేయడం సరికాదని దాడిని టేక్మాల్ బిజెపి అధ్యక్షులు నవీన్ గుప్తా ఖండించారు. మంగళవారం ఆయన విలేఖరులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు గుడ్లు,రాళ్లతో కార్యాలయం పై దాడి చేయడం సరైనది కాదని, బిజెపి కార్యాలయం పై దాడి చేయడం అమానుషమని ఆయన ఆన్నారు. బిజెపి కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు.

## వాజ్‌పేయి యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**హుస్నాబాద్ రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :** పట్టణంలోని మినీ స్టేడియంలో ఈనెల 9,10వ తేదీలలో వాజ్‌పేయి యువజన సంఘం ఆధ్వర్యంలో మై భారత్, ఎన్వైకే సిద్దిపేట తాలుకా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు బత్తుల శంకర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే పోటీలలో కబడ్డి, షటిల్, వాలీ బాల్, రన్నింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడా పోటీలలో పాల్గొవాలని ఆసక్తి గల 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు క్రీడాకారులు 9010030283, 7660813929, 9492613929, 9912431942 నంబర్లకు సంప్రదించి జట్లు,పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.క్రీడలలో ప్రతిభచూపిన జట్లకు క్రీడా సామాగ్రిలు బహుమతిగా అందజేయడం జరుగుతుందని వివరించారు.క్రీడలలో పాల్గొనేందుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించాల్సిన పని లేదన్నారు.క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 7, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం గ్రామ అధ్యక్షులు మామిడి సిద్దరాములు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఎం. సరస్వతి భర్త వెంకట్ కిష్టారెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 16 వేల రూపాయలు మంజూరైయినట్టు తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు కృషిమేరకు రూ. 16 వేలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నందు మైపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి సతీష్, వైస్ ప్రెసిడెంట్ కరికి ప్రశాంత్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నినావత్ మహేందర్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కొండపాక, జనవరి 7, ప్రభాతవార్త :** కొండపాక మండలంలోని అదర్శ (మోడల్) స్కూల్‌లో 2025-2026 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కొండపాక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ టిఎన్ యజ్ఞాశ్రీ తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లకు, 7,8,9,10వ తరగతులకు ఖాళీ అయిన సీట్లకు హెచ్‌టిటిపిఎస్;/తెలంగాణ, సిజిజి.గౌ.ఇన్ వెబ్ సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 6 జనవరి నుండి 28 ఫిబ్రవరి వరకు అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 13ఎప్రిల్ 2025న నిర్వహించే ప్రవేశ పరీక్ష అధారంగా సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జైలుశిక్ష

**అక్కన్నపేట, జనవరి 7,ప్రభాతవార్త :** బైండోవర్ ఉల్లంగిచిన వ్యక్తిని మంగళవారం జైలుకు పంపినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సిఐ పవన్‌కుమార్ రెడ్డి తెలిపారు.హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలోని అక్కన్నపేట మండలం గండిపల్లి డాక్యతండాకు చెందిన ముదవత్ కిషన్ గతంలో గుడుంబా తయారీ చేస్తూ పట్టుపడగా నిందితున్ని అక్కన్నపేట తహసీల్ధార్‌ముందు బైడోంవర్ చేయగా మరోసారి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడనని వెళ్లి తిరిగి మళ్లీ గుడుండా అక్రమంగా రవాణ చేస్తూ పట్టుపడి బైండోవర్ ఉల్లంగించగా బైడోంవర్ ఉల్లంగించిన వ్యక్తిని తహసీల్ధార్ ఆదేశాల మేరకు కిషన్‌ను కరీంనగర్ జైలుకు తరలించినట్లు సిఐవివరించారు.తమ స్టేషన్ పరిధిలో ఎవరైనా గుడుంబా తయారీ,రవాణా,అక్రమ అమమకాలు,బెల్లం పటికలు సరఫరా చేసినా,వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుపిడి యాక్టు నమోతు చేస్తామని హెచ్చరించారు.



నిందితున్ని రిమాండ్‌కు తరలిస్తున్న ఎక్సైజ్ అధికారులు